# మలబారు !

ఎగురలేని

గాలిపటం తోకలా

కొబ్బరి చెట్టు

నదిపై ఎండ–

భూతద్దంలో దూరిన

కిరణం

నీ తలను కాలుస్తుంది

పీతలను తరుముతుంది!

గుబురు తోపు వెనుక

మసక మసక

వెలుతురు. .

కిటికీ తెరిచే వుంది!

విశ్రమించిన

చెక్కపడవ

ఎక్కడికి పోగలదు?

విసుగనిపించదు వెన్నెల

ఇసుక రేణువు

స్థాణువు!

కొండకు దిగువున

కొలనులో

తేలే పూవు!!

22.09.97